క్లుప్తంగా

వల్లంపట్ల మాజీ సర్పంచ్ సుభద్ర మృతి



టి.నరసాపురం : వల్లంపట్ల మాజీ సర్పంచ్ సామంతపూడి సుభద్ర (75) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈమె 1995వ సంవత్సరం నుంచి 2000వ సంవత్సరం వరకు సర్పంచ్‌గా పనిచేశారు. ఆమె మృతి పట్ల జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణ రాజు, మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్ బాబు, శీలం వెంకటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

విద్యాకానుక కిట్ల పంపిణీ



విద్యార్థులకు మెడల్స్ బహూకరించిన దృశ్యం

టి.నరసాపురం : ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వైఎస్సార్ సీపీ నాయకులు విద్యార్థులకు సూచించారు. టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్‌లను పంపిణీ చేశారు. అలాగే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునంద, ఎంపీటీసీ నార్లపాటి వెంకటేశ్వరరావు, విద్యాకమిటీ చైర్మన్ పుట్టాల నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దేవరపల్లి సీతారామప్రసాద్, పార్టీ మండల యూత్ అధ్యక్షులు కన్నం సర్వేశ్వరరావు, మాదంశెట్టి మల్లికార్జునరావు, హెచ్‌ఎం లింగస్వామి, ఉపాధ్యాయులు ఆర్‌వీజీ కృష్ణారావు, కె.కుటుంబరావు, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం




విద్యార్థులను సత్కరించిన రోటరీ సభ్యులు

కొయ్యలగూడెం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తుండడం అభినందనీయం అని రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరివెళ్ల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్స్‌గా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు సన్మాన కార్యక్రమం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రేపల్లెవాడలోని రోటరీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. పరింపూడి బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎం.ఐశ్వర్య 582 మార్కులతో కొయ్యలగూడెం మండలంలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించగా జగన్నాధపురం హైస్కూల్‌కు చెందిన పుప్పాల హర్షవర్ధిని 577 మార్కులతో గోపాలపురం మండలంలో ప్రథమ స్థానం సాధించింది అన్నారు. విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఆయిల్ రిఫైనరీ నూతన యూనిట్ పరిశీలన

చింతలపూడి : మండలంలోని గోద్రేజ్ రిఫైనరీ ఆయిల్ నూతన యూనిట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఎంపీపీ డా.రాంబాబు నాయక్, ఎంపీడీఓ మురళీకృష్ణ బుధవారం పరిశీలించారు. యూనిట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళగిరి నుంచి వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభిస్తారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాక్టరీలో ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యంతో రైతుల సమస్యలపై చర్చించారు. రైతులకు సకాలంలో ఆయిల్‌పామ్ మొక్కలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పశు బీమా రైతులకు వరం



మాట్లాడుతున్న రామచంద్రరావు

జంగారెడ్డిగూడెం రూరల్ : తాడువాయి గ్రామీణ పశు వైద్యశాలలో బుధవారం వైఎస్సార్ బీమా పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏలూరు డివిజన్ పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు రామచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు బీమా పథకంపై అధికారులు రైతులకు అవగాహన కల్గించాలన్నారు. ఉప సర్పంచ్ కె.వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆస్పత్రి సహాయ సంచాలకులు దొర, పశువైద్యాధికారులు భీమేశ్వరరావు, శ్రీనివాసన్, అపురూప, డిప్యూటీ డైరెక్టర్ ఆఫీస్ పశువైద్యాధికారి రంగనాథ్‌లు, యరమాల సీతారాముడు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : పాడిరైతులకు వైఎస్సార్ పశు బీమా పథకం వరం అని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామచంద్రరావు, సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.సాయి బుచ్చారావు అన్నారు. పశు బీమా పథకంపై జీలుగుమిల్లిలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నసన్నకారు రైతులకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి 80 శాతం, ఎగువన ఉన్నవారికి 50శాతం సబ్సిడీతో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

ప్రతిఒక్కరికి యోగా అవసరం



జంగారెడ్డిగూడెం : కోర్టు ప్రాంగణంలో యోగాసనాలు వేస్తున్న న్యాయమూర్తులు, బార్ సభ్యులు



జంగారెడ్డిగూడెం : పిరమిడ్ మైత్రేయ మందిరంలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం



ద్వారకాతిరుమల : తిరుమలంపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల యోగాసనాలు

జంగారెడ్డిగూడెం : ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో ప్రతి ఒక్కరికి యోగా అవసరం అని జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం కోర్టు ప్రాంగణంలో బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. చేసే పనుల్లో ఏకాగ్రత కలిగి, అలసట తెలియకుండానే పనులు ముగించేందుకు యోగా తోడ్పతుందన్నారు. కార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.శ్రీరాజరాజేశ్వరి తేజస్వీ, యోగా ఉపాధ్యాయులు, కోర్టు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యోగా ఆచరణతో అనారోగ్యం దూరం

ది జంగారెడ్డిగూడెం పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీగౌరీ సుభద్ర పిరమిడ్ మైత్రేయ మందిరంలో పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షులు కాకి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం యోగ మిత్ర మండలి చవ్వా సూరిబాబు ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు యోగాసనాలు – ప్రాణాయామ సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా చవ్వా సూరిబాబు మాట్లాడుతూ యోగ ద్వారా శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని అన్నారు. స్థానిక యోగా గురువు దిలీప్ మాట్లాడుతూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా ఆచరిస్తే అనారోగ్యం ఎన్నటికీ దరిచేరదని అన్నారు. అలాగే పిరమిడ్ ట్రస్ట్ ప్రతినిధులు పాలడుగుల సురేష్, కొలనువాడ శిరీష ఆధ్వర్యంలో శ్వాస మీద ధ్యాస ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త, ప్రవాస భారతీయులు సుదర్శన వర్మ చేతుల మీదుగా ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాలపర్తి శ్రీనివాస్, భారతీలక్ష్మి, దాకారపు కృష్ణ, ఉడా రాంగోపాల్, చామర్తి శ్రీరాములు, దండు ధనరాజు, దాసరి శేషు, కేఎల్ఎన్ ధనకుమార్, తటవర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగా గురువులకు సత్కారం

యోగా వల్ల మానసిక ఉత్సాహం కలిగి ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాస్ అన్నారు. జంగారెడ్డిగూడెం అల్లూరి సీతారామరాజు పార్క్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, ఎంఎస్ రామారావు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో యోగా గురువులు టి.రామారావు, తాంద్ర దిలీప్‌లను ఘనంగా సత్కరించారు. విజయరామరాజు, నరసింహరాజు, బోడ సత్యనారాయణ, కనికళ్ల వెంకటేశ్వరరావు, కూచిభట్ల రాము, కొంచాడ దుర్గాప్రసాద్, సలాది సుబ్బారావు, గణేష్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాపై విద్యార్థులకు అవగాహన

కొయ్యలగూడెం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు అదేవిధంగా విద్యాలయాలలో కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో యోగా ధ్యాన మిత్రమండలి, వాకర్స్ క్లబ్ సభ్యులు ఎస్‌బీజీ శేఖర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసి విద్యార్థులకు యోగాపై అవగాహన పెంపొందించారు. ప్రకాశం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రపంచానికి భారతదేశం కర్మభూమి వంటిదని యోగా ద్వారా ప్రపంచంలో భరత ఖండం ప్రాముఖ్యత మరింత ఇనుమడింప చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ వి.జనార్దన్ పేర్కొన్నారు.

శారీరక, మానసిక వికాసానికి యోగా దోహదం

కామవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆన్‌లైన్ వీడియో ద్వారా అంతర్జాతీయ యోగా నిపుణులు జి.సైదులు అందించిన యోగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వివిధ యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రబాబు మాట్లాడుతూ శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసికంగా ఉల్లాసంగా ఉంటామని, శారీరక మానసిక వికాసానికి యోగా ఎంతో దోహదం చేస్తుందని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగాసనాలు చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, ఎం.మల్లేశ్వరరావు, జి.రామ్మోహన్, వి.శ్రీనివాస్, డి.మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ద్వారకాతిరుమల: సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని తిరుమలంపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.ఆదినారాయణ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పాఠశాలలో బుధవారం విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందనానరు. అంతేకాకుండా శరీరంలోని రుగ్మతలు తొలగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శేషుకుమారి తదితరులున్నారు.

లక్కవరంలో...

జంగారెడ్డిగూడెం రూరల్ : అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు జి.లక్ష్మీ యోగసనాలలో శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసన్న పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం : యోగా గురువులను సత్కరిస్తున్న పలువురు నాయకులు



కొయ్యలగూడెం : బాలుర హైస్కూల్లో యోగాసనాలు వేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



కామవరపుకోట : విద్యార్థులతో యోగ ఆసనాలు వేయిస్తున్న ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు



జంగారెడ్డిగూడెం రూరల్ : లక్కవరంలో యోగ ఆసనాలు వేస్తున్న దృశ్యం

ఇళ్ల తొలగింపును అడ్డుకున్న పేదలు



అధికారుల వద్ద మొరపెట్టుకుంటున్న ప్రజలు

జంగారెడ్డిగూడెం రూరల్ : నాగులగూడెంలో ప్రభుత్వ పోరంబోకు భూములో ఉన్న ఇళ్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టగా, పేదలు అడ్డుకున్నారు. జేసీబీతో రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పోలీస్ అధికారుల సహకారంతో తొలగింపు చర్యలకు సిద్ధమయ్యారు. దీంతో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న 48 మంది కుటుంబాలు జేసీబీని అడ్డుకుని, పెట్రోల్ డబ్బాతో ఆందోళన చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని తమకు వేరొక ప్రాంతాల్లో స్థలాన్ని కేటాయించి గృహాలు నిర్మించి ఇస్తే ప్రస్తుత ఉంటున్న స్థలాల్లో ఇళ్లను ఖాళీ చేస్తామని పేదలు తెలిపారు. ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఆక్రమణలు తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలతో తొలగించడానికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. వేరొక ప్రాంతంలో ఇళ్లస్థలాలు కల్పించేందుకు తీర్మానం చేశామని, రోడ్డు పక్కన ఉంటున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని సర్పంచ్ గోలి వెంకటేశ్వరి తెలిపారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి జీవీ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ సునీల్, ఎస్సై దుర్గ మహేశ్వరరావు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికా సంరక్షణకు ప్రభుత్వం కృషి



కోయరాజమండ్రి పాఠశాలలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ మోహన్‌రావు

బుట్టాయగూడెం : బాలికల విద్యకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సర్పంచ్ రవ్వా చంద్రకళ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు అన్నారు. మండలంలోని కోయరాజమండ్రి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వద్ద బాల్య వివాహాల నిరోధక చట్టంపై బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బాలికల సంరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.ఝాన్సీరాణీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్కా రవితేజ, పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు భూక్యా జ్యోతి, గ్రామ పెద్దలు బానోతు బాబూరావు, బానోతు శ్రీరామూర్తి, బానోతు కృష్ణ నాయక్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కుక్కునూరు : స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కుక్కునూరు పాత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు అధ్వానంగా ఉందని, వర్షాలు పడితే రోడ్డుపై నడిచే పరిస్థితి లేదని, గోదావరి వరదలకు కూలిన ఇళ్లకు సంబంధించి నష్టపరిహారం జమకాని విషయమై, సీజనల్ వ్యాధులు, మంచినీరు తదితర అంశాలపై సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తగు వివరణలు ఇచ్చారు. అంతేకాక అధికారులు ప్రగతి నివేదిలను చదివి వినిపించారు. ఈ సమావేశానికి అనారోగ్యం కారణంగా ఎంపీపీ గైర్హాజరు కాగా, జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, ఎస్సై శ్రీనివాస్, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌లో చేరి సేవలు అందించాలి



చింతలపూడి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

చింతలపూడి : సేవాదృక్పథం ఉన్న లయన్స్ క్లబ్‌లో చేరి తమ సేవలు అందించాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ పంకజాక్షన్ పిలుపునిచ్చారు. గోలి రంగారావు, రామానుజమ్మ లయన్స్ సేవా కేంద్రంలో చింతలపూడి లయన్స్‌క్లబ్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడు గద్దమడుగుల రాజేష్‌నాయుడు, కార్యదర్శి కె.శేషగిరిరావు, కోశాధికారి వాసిరెడ్డి శ్రీనివాస్‌లచే పంకజాక్షన్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లాలో ఎక్కువ సేవా కార్యక్రమాలకు సహకరించిన ఎల్‌సిఐఎఫ్ గోలి చంద్రశేఖర్‌రెడ్డికి లయన్ ఆఫ్‌ది డిస్ట్రిక్ట్ అవార్డు, డీసీలు చిల్లపల్లి రామ్మోహన్ రావు, ఎ పవన్‌కుమార్‌లకు అప్రిసియేషన్ అవార్డులు, ఎక్కువ మంది సభ్యులను చేర్పిన అధ్యక్షులు భగవాన్ శంకర్‌కు గవర్నర్ మెడల్, జిల్లా ఉత్తమ రెండవ ట్రెజరర్ అవార్డు నలమాటి శ్రీనివాసరావుకు గవర్నర్ అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్ గవర్నర్ కాకరాల వేణుబాబు, రీజియన్ చైర్ పర్సన్లు జంగా చెన్నకేశవరెడ్డి, ఎర్రంరాజు, జెడ్పీ మందపాటి సత్యవతి, రత్నకుమారి, సీహెచ్ అబ్బయ్య, చిక్కాల సుధాకర్, ఎస్ఎస్ఎన్ గాంధి, ఖాజా మొయినుద్దీన్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మండల కోఆర్డినేటర్ సత్యకుమార్

కుక్కునూరు : సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకోవాలని మండల వలంటీర్ కోఆర్డినేటర్ జె సత్యకుమార్ సూచించారు. బుధవారం మండల సచివాలయ కన్వీనర్ ఆవుల బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో మారేడుబాక సచివాలయ గృహసారథులు, వలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యకుమార్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. అర్హులైనప్పటికి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారెవరైనా ఉంటే వారికి అందేలా చేసే బాధ్యత వలంటీర్లు, గృహ సారథులదేనన్నారు. కార్యక్రమంలో మారేడుబాక సచివాలయ కన్వీనర్ రాయి సత్యనారాయణ, బట్టు వీరబాబు, మెడబలిమి ప్రవీణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన కల్పించాలి

కొయ్యలగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రారంభించే జగనన్న సురక్ష పథకంతో ప్రతి ఇల్లు శోభిల్లాలి అని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ తేలే శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మంగపతిదేవిపేట సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జూలై 4న ప్రారంభమయ్యే జగనన్న సురక్ష పథకం మండలంలో మొట్టమొదటిసారిగా మంగపతిదేవిపేట గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వలంటీర్లకు, గృహసారథులకు, సచివాలయం కన్వీనర్లకు జగనన్న సురక్ష పథకం ఉద్దేశం గురించి దిశా నిర్దేశం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం పరమార్థం ప్రజా సంక్షేమమేనన్న విషయం అందరికీ తెలియాలన్నారు. ప్రజలలో అవగాహన కల్పించేలా సమష్టి కృషి చేయాల్సిందిగా ప్రతిజ్ఞ పాటించారు. చిడిపి రవి, చిడిపి వెంకటరమణ చిడిపి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోండి



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న వందనపు సాయిబాల పద్మ

జంగారెడ్డిగూడెం : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రీ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ అన్నారు. జంగారెడ్డిగూడెం 2వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె బుధవారం సందర్శించారు. అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న గుడ్లు, పాలు, వైఎస్సార్ కిట్, బాలామృతం తదితర పౌష్టికాహారం పంపిణీపై ఆరా తీశారు. స్టాకు రికార్డులను పరిశీలించారు. పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాల పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలను తల్లిదండ్రులు, బాలింతలు, చిన్నారులు, కిషోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మూడేళ్ల నుంచి ఆరేళ్ల వయసు లోపు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి, ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పెసరగంటి గంగ, ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూలా, సూపర్‌వైజర్ ఎం.మంగతాయారు, అంగన్‌వాడీ టీచర్ టి.వరలక్ష్మి, షేక్ లక్ష్మీబీబీ, తల్లులు, ప్రీస్కూల్ చిన్నారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆర్థిక సహాయం



రామయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొయ్యలగూడెం : రాజవరం గ్రామ పంచాయతీ వైఎస్సార్ సీపీ కమిటీ మృతి చెందిన సీనియర్ కార్యకర్త కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం బుధవారం అందజేసింది. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త, చల్లా రామయ్య (65) ఇటీవల మృతి చెందారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు తెలిపారు. దీంతో రామయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం వెంటనే అందచేయాలని సంబంధిత శాఖాధికారులకు జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి సూచించారు. కుటుంబఅవసర తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గ్రామ కమిటీ ఆర్థిక సహాయం అందజేసింది అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాముల నాగముని స్వామి, శ్రీరంగం విశ్వనాథం, అనంతల సుబ్బారావు, నేలపోలు సూరిబాబు, ఆకుల తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలని నిర్వాసితుల వినతి

కుక్కునూరు : గత గోదావరి వరదల కారణంగా ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి పరిహారం అందించాలని కుకునూరు ఎ-బ్లాక్‌కు చెందిన నిర్వాసితులు బుధవారం తహసీల్దార్ ప్రమద్వరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపరిహారం సర్వే అనంతరం ప్రకటించిన జాబితాలో కొంతమంది పేర్లు మిస్సయ్యాయని, ఆ పేర్లకు మరోసారి కూడా సర్వే చేశారని, అయినప్పటికి కొందరి ఖాతాల్లోనే పరిహారం జమచేశారని తహసీల్దార్‌కు వివరించారు. వెంటనే తక్కిన నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసి ఆదుకోవాలని కోరారు.

నేడు పి.రాజవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి) : జీలుగుమిల్లి మండలం పి.రాజవరంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కెక్కిరాల చక్రి,రాములు కోరారు.

24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

టి.నరసాపురం : ఈ నెల 24వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీఎస్ఎల్ మంగాకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మి అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటల నుంచి జరిగే సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చిస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. విద్యుత్ లైన్‌ల మీద చెట్లు నరికే పని నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలోని బాలాజీ రోడ్, రాజుల కాలనీ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉప్పలమెట్ట, రావూరి జంక్షన్, సుబ్బంపేట, సాలిపేట ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

జంగారెడ్డిగూడెం : ఐరన్ ఊసలు లోడుతో వెళుతున్న ఆటో బోల్తా పడడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. బుధవారం జంగారెడ్డిగూడెం పేరం పేటరోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆటో తిరగబడటంతో వెనకాల కూర్చొన్న లక్కవరం గ్రామానికి చెందిన మల్లెల్లి వెంకట్రావు అనే వ్యక్తిపై ఐరన్ ఊసలు పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వెంకట్రావును స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.